క్లుప్తంగా

5, 6వ తేదీల్లో హోం ఓటింగ్

డోర్నకల్: డోర్నకల్ నియోజకవర్గంలో ఈనెల 5, 6వ తేదీల్లో హోం ఓటింగ్ నిర్వహించనున్నారు. 5వ తేదీన కురవి, సీరోలు, డోర్నకల్ మండలాల్లో, 6వ తేదీన మరిపెడ, దంతాలపల్లి, నర్సింహులపేట, చిన్నగూడూరు మండలాలకు నిర్వహించనున్నారు.

నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా వీరన్నయాదవ్



మహబూబాబాద్ రూరల్: టీపీసీసీ రాష్ట్ర ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజవర్గ కోఆర్డినేటర్‌గా మేకల వీరన్నయాదవ్‌ను నియమించామని కమిటీ చైర్మన్ కపిలవాయి దిలీప్ కుమార్ శుక్రవారం తెలిపారు.

మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

గార్ల: 'వృథాగా మిషన్ భగీరథ నీరు' అనే శీర్షికన శుక్రవారం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు స్పందించారు. గార్ల మేజర్ గ్రామ పంచాయతీ జీవంజిపల్లి గ్రామంలో వారం రోజులుగా లీక్ అవుతున్న మిషన్ భగీరథ పైపులైన్‌కు ఏఈ వేణుగోపాల్‌రెడ్డి సిబ్బందిచే మరమ్మతులు చేయించారు.

కాంగ్రెస్‌లో చేరికలు

కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి చిప్పరపల్లి సైదులు, బచ్చలకూర వెంకన్న, చిప్పరపల్లి అశోక్, అన్నెపర్తిరాములు కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. అనంతరం ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీరోలు మండల పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, నాయకులు కృష్ణారెడ్డి, వెంకన్న, లక్ష్మీనారాయణ, వినయ్, శ్రీను, మస్తాన్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కాడెద్దు మృతి



నెల్లికుదురు: ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై కాడెద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని వస్త్రాం తండాలో శుక్రవారం చోటు చేసుకుంది. వస్త్రాం తండాకు బాధిత రైతు భూక్య వెంకన్న మేతకోసం కాడెద్దును వదిలాడు. మేత మేసుకుంటూ కాడెద్దు ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుత్ షాక్‌గురై అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ రూ.70వేలు ఉంటుందిన బాధిత రైతు బోరున విలపించాడు.

తీన్మార్ మల్లన్నను కలిసిన సమ్మయ్యగౌడ్



కేసముద్రం: నల్లగొండ జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను, మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ శుక్రవారం కలిశాడు. కేసముద్రం మండల కాంగ్రెస్ నేతల సహకారంతో గ్రాడ్యుయేట్స్ ఓటర్లను ప్రత్యక్షంగా కలసి, గెలుపుకు కృషి చేస్తామని మల్లన్నకు తెలిపినట్లు సమ్మయ్యగౌడ్ పేర్కొన్నారు. ఆయన వెంట అశోక్ ఉన్నారు.

కోళ్లకు కూలర్



కేసముద్రం: ఎండతీవ్రత విపరీతంగా పెరుగుతుండటంతో ప్రజలు, మూగజీవులు అల్లాడుతున్నాయి.. ఈ మేరకు కొద్దిరోజులుగా ఎండ తీవ్రత ఎక్కువ అవుతుండటంతో ఓ షాపులో కోళ్లు సొమ్మసిల్లి పోతుండటంతో యజమాని కోళ్లకు ప్రత్యేకంగా కూలర్‌ను ఏర్పాటు చేసిన సంఘటన కేసముద్రం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కేసముద్రంలో కోళ్ల షాపు నడుపుకుంటూ జీవనం సాగించే బనిషెట్టి విజయ, వెంకటేష్ దంపతులు, కొద్దిరోజులుగా విపరీతంగా ఎండకొడుతుండటంతో ప్రత్యేకంగా కూలర్‌ను ఏర్పాటు చేసి, వాటిపై నీళ్లు కొడుతున్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- ఎమ్మెల్యేలు మురళీనాయక్, రాంచంద్రునాయక్

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజాసంక్షేమం కోసమే పనిచేస్తుందని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు కోరుతూ మండలంలోని ముడుపుగల్, అయోధ్య గ్రామాలలో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో ముచ్చటించి ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరాడు. ప్రస్తుత ఎంపీ కవిత, మాజీ ఎంపీ సీతారాంనాయక్ మానుకోట పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చిన దాఖలాలులేవని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ చీరిక వేణురెడ్డి, సమాజాన్ రెడ్డి, కొప్పుల వెంకన్న, కంట్రాల రవి, తదితరులు ఉన్నారు.



మహబూబాబాద్ రూరల్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

13వ వార్డులో ప్రచారం

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను గెలిపించాలని పట్టణంలోని 13వ వార్డు రామచంద్రాపురం కాలనీలో శుక్రవారం వార్డు కౌన్సిలర్ బుజ్జివెంకన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆరెందుల వెంకటేశ్వర్లు ప్రచారం నిర్వహించారు.

గూడూరు: మండలంలోని మర్రిమిట్ట శివారు తోటదస్రుతండాలో బలరాంనాయక్ గెలుపు కోరుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో టింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సూనావత్ రాధ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పెసరి శివ, కుమారస్వామి, శివ పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతోని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అర్బన్ కార్యదర్శి గండు కార్తిక్‌గౌడ్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో 2, 3 వార్డు అధ్యక్షులు రవి, పాపచారి, నాయకులు మహేందర్‌రెడ్డి, సుదర్శన్‌చారి, రవీంద్రచారి, లింగస్వామి, సహదేవ్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.



మరిపెడ రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు

మరిపెడ రూరల్: కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని రాంపురం, చిల్లంచర్ల, బావోజిగూడెం, నీలికుర్తి, స్టేజితండా, ఆనెపురం, వెంకంపాడు తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే శుక్రవారం పర్యటించి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాంనాయక్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రజాపాలనకు చరమగీతం పాడాలంటే కాంగ్రెస్ పార్టీని ప్రతీ ఒక్కరు ఆదరించి ఓటు వేయాలన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, నూకల శ్రీరంగారెడ్డి, ఆర్టీఐ మాజీ కమిషనర్ శంకర్‌నాయక్, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గుగులోతు రవి, షేక్ కలీల్, షేక్ ఖాదర్, కుడితి నర్సింహారెడ్డి, గుండగాని వెంకన్న, సాయి నాయకులు పాల్గొన్నారు.

బయ్యారం: బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని కోయగూడెంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, కాంతారావు, వెంకటజానయ్య, భాస్కర్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: జమాండ్లపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

జోరుగా పార్టీల ప్రచారం

తొర్రూరు రూరల్: మండలంలోని 29 గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు చేపట్టిన ఇంటింటా ప్రచారంలో శుక్రవారం జోరు పెంచారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌కు మద్దతుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రచారం చేస్తున్నారు. అదే విధంగా బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకుడు రాంమోహన్‌రెడ్డిలతోపాటు మండలస్థాయి, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలసి డప్పుచప్పుళ్లు, ఆటపాటలు, కోలాటాలతో నృత్యాలు చేస్తూ ఇంటింటా ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీల మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొంటున్నారు.

ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

మహబూబాబాద్ రూరల్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలని రూరల్ ఎస్సై వి.దీపిక అన్నారు. మహబూబాబాద్ మండలంలోని అమనగల్ గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రజలు గ్రామంలో ఎలాంటి గొడవలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో కలసిమెలసి ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్సై రమేష్, కానిస్టేబుళ్లు రాందాస్, విజయ్ పాల్గొన్నారు.

మోదీతోనే అభివృద్ధి సాధ్యం



డోర్నకల్: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

డోర్నకల్: ప్రధాని నరేంద్ర మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ మండల అధ్యక్షుడు గణేష్‌నాయక్ తెలిపారు. డోర్నకల్‌లో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. సీతారాంనాయక్‌కు ఓటేసి గెలిపిస్తే ప్రధానిగా మోదీ ద్వారా రాష్ట్రానికి అభివృద్ధి ఫలాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దేవా నాయక్, నాయకులు రెహమాన్, బాసాని నాగేశ్వర్‌రావు, ఉపేందర్, చింతమల్ల జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సీతారాంనాయక్‌ను గెలిపించాలి

గార్ల: మహబూబాబాద్ పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ గెలుపు కోరుతూ ఆయన కోడలు ప్రియాంక గార్ల మండలంలో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతంపేట, మర్రిగూడెం, అంకన్నగూడెం గ్రామాలకు చెందిన 20 కుటుంబాలు బీజేపీలో చేరగా, వారికి ఆమె పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో తిరిగి ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విమల్‌కుమార్‌జైన్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమణి, శ్రీను, అజ్మీర రాము, దేవా, గణేష్‌నాయక్ పాల్గొన్నారు.



గార్ల: ప్రచారం చేస్తున్న ప్రియాంక

గీత కార్మికుడి మృతి

తొర్రూరు రూరల్: తాటి చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలతో ఓ గీత కార్మికుడు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై జగదీష్, కుటుంబ సభ్యుల కథనం.. మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన ఉమ్మగాని వెంకన్నగౌడ్(42) అనే గీత కార్మికుడు ఆరు రోజుల క్రితం తాటి చెట్టు నుంచి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు తొర్రూరులో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అందించి, వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో వెంకన్నగౌడ్ శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి భార్య రాధికతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కేసు నమోదు

దంతాలపల్లి: మండలంలోని గున్నెపల్లి గ్రామంలో పోలీసులు సోదాలు చేస్తుండగా మహంకాళి శశిరేఖ ఇంట్లో 10లీటర్ల గుడుంబా లభ్యం అయింది. గుడుంబాను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపాడు. త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 15 మందిని తహసీల్దార్ శ్రీనివాస్‌రావు ముందు బైండోవర్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నాడు.

తెలంగాణ జాతిపోరు ఆల్బమ్ ఆవిష్కరణ

నెహ్రూసెంటర్: సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి రాసిన తెలంగాణ జాతిపోరు ఆల్బమ్‌ను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్యే మురళీనాయక్ పార్లమెంట్ ఎన్నికల సభలో శుక్రవారం ఆవిష్కరించారు.సీపీఐ జాతీయ కార్యదర్శి అతుల్‌కుమార్‌అంజన్ మృతి చెందగా సీపీఐ ఎన్నికల సభ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్రకార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి బి.విజయసారథిరెడ్డి, సాబీర్‌పాషా, మల్లికార్జున్‌రావు, అజయ్‌సారథిరెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, పెరుగు కుమార్ పాల్గొన్నారు.



సీడీని ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల

'మోసం చేసిన కాంగ్రెస్‌ను ఓడించాలి'



మాట్లాడుతున్న రెడ్యానాయక్

కురవి: అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఎంపీ ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం నారాయణపురం, గుండ్రాతిమడుగు(విలేజి), కొత్తూరు(జీ), స్టేషన్‌గుండ్రాతిమడుగు, రాజోలు, బలపాలతోపాటు శివారు తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు లాలయ్య, వాసురాజు, చంటి, భాస్కర్, కరుణాకర్, సూర్యానాయక్, మాలి వీరన్న, మస్తాన్, సైదులు, రమేష్, పిచ్చిరెడ్డి, రవి పాల్గొన్నారు.

'తీవ్రమైన ఎండలతో ప్రజలకు ముప్పు'

డోర్నకల్: తీవ్రమైన ఎండలతో ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డోర్నకల్ సీఐ బి.ఉపేందర్‌రావు తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్‌లోని ఆటో అడ్డా వద్ద డోర్నకల్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎస్సై కోటేశ్వర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో దత్త హ్యూమన్ సర్వీసెస్ వలంటీర్, దత్త భక్తుల ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప్పుల ఏకాంతం, మడుపు కృష్ణమూర్తి, కొప్పుల శంకర్, ఉప్పుల వంశీ, బిజ్జాల ప్రభాకర్, రామడుగు వెంకటాచారి, ఎండి.అయూబ్‌ఖాన్ పాల్గొన్నారు.



డోర్నకల్: చలివేంద్రం ప్రారంభిస్తున్న సీఐ

మానుకోటకు తరలిన సీపీఐ శ్రేణులు



మానుకోటకు వెళ్తున్న సీపీఐ శ్రేణులు

కురవి: మానుకోటలో సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన పార్లమెంట్ స్థాయి సభకు కురవి మండల కేంద్రం నుంచి సీపీఐ శ్రేణులు శుక్రవారం ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. 10 నెలల క్రితం సీపీఐ ఆధ్వర్యంలో కురవిలో వేసిన గుడిసెలను క్రమబద్ధీకరించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌కు సభలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, నాయకులు బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న పాల్గొన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు, ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కుమార్ అంజన్ శుక్రవారం మృతి చెందడంతో సంతాపం వ్యక్తం చేశారు.

ఓఆర్‌ఎస్ ద్రావణం తీసుకోవాలి

డోర్నకల్ : ఎండలో తిరిగే వారు ఓఆర్‌ఎస్ (ఓరల్ డీ హైడ్రేషన్ సాల్యూషన్) ద్రావణం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎక్కువ సేపు ఎండలో పని చేసేవారు, ఎండలో ప్రయాణించే వారి శరీరంలో నీటి శాతం, సోడియం, పోటాషియం శాతం తీవ్రంగా తగ్గిపోతుంది. ఇలాంటి సమయంలో నీటితో ఓఆర్‌ఎస్ పొడి కలిపి తాగితే ఉపశమనం కలుగుతుంది. ఓఆర్‌ఎస్ ద్రావణం తీసుకున్న కొద్ది సేపటికే శరీరంలో నీటి శాతం, సోడియం, పొటాషియం పెరిగే అవకాశాలు ఉన్నాయి. శారీరక శ్రమ, వ్యాయామం చేసి అలసిపోయిన సమయంలోనూ ఓఆర్‌ఎస్‌ను హెల్త్ డ్రింక్‌లా తీసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. వాంతులు, విరేచనాలు, జ్వరం, ఆహారం తీసుకోని సమయంలో ఓఆర్‌ఎస్ తీసుకుంటే శరీరంలో న్యూట్రిషన్ సప్లమెంట్‌లా పని చేస్తుంది. షుగర్ శాతం ఎక్కువ ఉన్నవారు ఓఆర్‌ఎస్ ద్రావణాన్ని తీసుకోవద్దని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పలు రకాల ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, ద్రావణాలు అందుబాటులో ఉన్నా డబ్ల్యూహెచ్‌ఓ సంస్థ ప్రతిపాదించిన ఓఆర్‌ఎస్‌నే తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల్లోని ఉపకేంద్రాల ద్వారా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.



పీహెచ్‌సీలో ఉచితంగా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న వైద్యుడు

కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా..

గూడూరు: కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేసిన ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని గాజులగట్టుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు గోపగాని మహేందర్‌గౌడ్ (50) నాలుగు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమాలోకి వెళ్లి శుక్రవారం మృతి చెందాడు. విషయం తెల్సుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు.

సంక్షిప్త సమాచారం

బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభం



గార్ల: గార్లలో బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపును ఎస్సై ఎస్.జీనత్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి సమాజంలో యువతీ, యువకులు చదువులతోపాటు క్రీడల్లో సైతం రాణించాలని సూచించారు. కార్యక్రమంలో క్రీడాకారులు సూత్రపు జయశంకర్, ఉప్పరి శ్రీనివాస్, కత్తుల ప్రశాంత్, బూర్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

5న సీపీఎం పార్లమెంట్ ఎన్నికల సభ

నెహ్రూసెంటర్: సీపీఎం బలపర్చిన ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపును కాంక్షిస్తూ పార్టీ పార్లమెంట్ స్థాయి సమావేశం ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ శుక్రవారం తెలిపాడు. పార్టీ నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మురళీకృష్ణను గెలిపించాలి

బయ్యారం: న్యూడెమోక్రసీ తరఫున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మోకాళ్ల మురళీకృష్ణను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని వెంకట్రాంపురంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, మురళి, రాందాస్, హుస్సేన్, నరేష్, భిక్షం, జేత్యా పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయ ఇన్‌చార్జ్ ఈఓగా సులోచన

కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయ ఇన్‌చార్జ్ ఈఓగా ఖమ్మం సహాయ కమిషనర్ సులోచన శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు.

ఉపాధి కూలి రూ.500 చెల్లించాలి

దంతాలపల్లి: ఉపాధికూలీలకు కొలుతలతో సంబంధం లేకుండా రోజువారి కూలి రూ.500 చెల్లించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న డిమాండ్ చేశాడు. శుక్రవారం మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను పరిశీలించాడు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

కేసముద్రం: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని 3 ఎకరాల గడ్డివామి దగ్ధమైన సంఘటన మండలంలోని మర్రితండాజీపీ శివారు చెరువుముందు తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. తండాకు చెందిన వాంకుడోతు చిరంజీవి, సమ్ములకు చెందిన 3 ఎకరాల గడ్డివామి పక్కపక్కనే ఉండగా, ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో మంటలు వ్యాపించాయి. దీంతో చుట్టుపక్కల రైతులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఇంతలో అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పేశారు.

విద్యార్థినికి సన్మానం



మహబూబాబాద్ రూరల్/మహబూబాబాద్ అర్బన్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన లావుడ్య నిఖిత, ఆమె తల్లిదండ్రులు సక్రాం, గంగను ఈదులపూసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం పూజారి వీరయ్య, ఉపాధ్యాయులు ప్రకాష్, గొర్రె శీను, కోటయ్య, స్వప్న, భాగ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కనకయ్యకు పితృవియోగం



పుల్లయ్య (ఫైల్)

గార్ల: ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య (85) బుధవారం రాత్రి స్వగ్రామమైన కోయగూడెంలో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సందర్శించి ఎమ్మెల్యే కనకయ్యను పరామర్శించారు. ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, గుండా వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, వెంకట్రామయ్య, మండల అధ్యక్షుడు రామారావు, నాగేశ్వరరావు, కృష్ణగౌడ్, తదితరులు ఉన్నారు.

బెల్ట్‌షాపుపై పోలీసుల దాడి

గార్ల: మండలంలోని కోట్యానాయక్‌తండాకు చెందిన ధరమ్‌సోత్ కృష్ణ బెల్ట్‌షాపుపై పోలీసులు దాడి చేసి రూ.1950 విలువ గల అక్రమ మద్యంను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్‌కుమార్ శుక్రవారం తెలిపారు.

పరామర్శ..

మహబూబాబాద్ అర్బన్: బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు ఇటీవలే ఖమ్మం వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మంలో శ్రీరక్ష ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి రామచంద్రరావును పరామర్శంచారు. పరామర్శలో బీజేపీ నాయకులు పల్లే సందీప్, నరేష్, సందీప్, బాలు తదితరులు పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలో ఇటీవల మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పెనుగొండ వీరభద్రప్రసాదరావు మృతి చెందాడు. ఈ మేరకు బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత శుక్రవారం మృతుడి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బాదావత్ రాజునాయక్, సంగెం భరత్‌కుమార్, నూతక్కి నర్సింహరావు, ఆమెడ మల్లికార్జున్, ఇరుగు వెంకన్న పాల్గొన్నారు.

'ఆటంకాలు అధిగమించి మంచి ఫలితాలు'



డోర్నకల్: డోర్నకల్ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు అనేక ఆటంకాలను అధికమించి 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించారని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాలికల గురుకుల పాఠశాలను కురవి నుంచి డోర్నకల్‌కు తరలించిన సమయంలో వసతులకు సంబంధించి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. అన్ని ఆటంకాలు అధికమించి విద్యారినులు మంచి ఫలితాలు సాధించారన్నారు. అనంతరం 10/10 జీపీఏ సాధించిన విదార్థిని శరణ్యను, ఆమె తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రిజ్వానా, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్: 9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
బి. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646